ఛత్రపతి శివాజీకి నివాళి

- వాడవాడలా ర్యాలీలు
- పలుచోట్ల శివాజీ విగ్రహాల ఆవిష్కరణ
- మరికొన్ని చోట్ల విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన నాయకులు


మల్లూర్‌లో శివాజీ విగ్రహావిష్కరణ..


నిజాంసాగర్‌లో శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ చేస్తున్న స్థానికులు


బ్రాహ్మణపల్లిలో ద్విచక్ర వాహనాల ర్యాలీ..


జుక్కల్‌లో నిర్వహించిన శివాజీ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు


పెద్దకొడప్‌గల్ మండలం అంజని చౌరస్తా ఛత్రపతి శివాజీ జెండా ఆవిష్కరణ..


తాడ్వాయిలో..


కామారెడ్డిలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఆర్యక్షత్రీయ సంఘం నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. కామారెడ్డిలో హిందూవాహిని ఆధ్వర్యంలో వీక్లీ మార్కెట్ నుంచి కొత్తబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాంసాగర్ మండలం మల్లూర్ గ్రామంలో ఛత్రిపతి శివాజీ విగ్రహాన్ని జుక్కల్ మహరాజ్ గోపాల్‌మహారాజ్ అవిష్కరించారు. అనంతరం ద్విచక్రవాహనాలతో ర్యాలీ చేపట్టారు. బాన్సువాడ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి బాన్సువాడలో నివాళులర్పించారు. మద్నూర్‌లో విగ్రహం ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీకాంతరావ్ రూ. లక్ష విరాళం ఇచ్చారు. దోమకొండలో ఛత్రపతి సేవాదళ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధారి మండలం సీతాయిపల్లిలో శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం మాజీ జెడ్పీటీసీ తానాజీరావు భూమి పూజ చేశారు. లింగంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో కామారెడ్డి ప్రముఖ్ సాయినాథ్ మాట్లాడుతూ 500 ఏళ్ల దురాక్రమణలో ఉన్న దేశానికి ఉదయిస్తున్న సూర్యుడిలా శివాజీ 12 ఏళ్ల వయస్సులోనే విదేశీలను ఎదిరించాడన్నారు. 37 ఏళ్ల వయస్సులో 390 యుద్ధాల్లో పాల్గొన్న గొప్ప వీరుడు శివాజీ అన్నారు.


బాన్సువాడలో డీసీసీబీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి


ఇబ్రహీంపేట్‌లో..


బీర్కూర్ మండలం బరంగేడ్గిలో చిన్నారులు..


పిట్లంలో..


దోంగ్లీలో వైఎస్సార్‌టీపీ నాయకులు..


కామారెడ్డిలో మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి..


రాజంపేట మండలం ఆరేపల్లిలో కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో..


లింగంపేట అంబేడ్కర్ చౌరస్తాలో..


రామారెడ్డిలో ర్యాలీ..


గాంధారి మండలం మాధవపల్లిలో..



గోపాల్‌పేటలో ర్యాలీ, బాన్సువాడలో చిన్నారులు

క్లుప్తంగా

త్వరలో అందుబాటులోకి బస్తీ దవాఖానా సేవలు



ఎల్లారెడ్డి: మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామంలో నిర్మిస్తున్న బస్తీ దవాఖానాను మున్సిపల్ చైర్మెన్ కుడుముల సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. బస్తీ దవాఖానాలను లింగారెడ్డిపేట, గండిమాసానిపేటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనులు చివరి దశకు చేరుకున్నందున త్వరలోనే వాటి ద్వారా సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఆయన వెంటన కౌన్సిలర్లు రాము, సాయిలు ఉన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



నిజాంసాగర్: జుక్కల్ మండలం భవాని తండాలో సేవాలాల్ మహారాజ్, జగదాంబదేవి ఆలయాల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీకాంతరావ్ భూమిపూజ నిర్వహించారు.

రేపు ఉచిత పశువైద్య శిబిరం

కామారెడ్డి రూరల్: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉగ్రవాయి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఏఎంసీ చైర్మన్ పిప్పిరి వెంకటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు జరిగే వైద్య శిబిరానికి పశువుల తీసుకొచ్చి చికిత్స చేయించుకోవాలని సూచించారు.

ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



పిట్లం: సినీ హీరో అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా అల్లు అర్జున్ ఆర్మీ సభ్యులు ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అభిమానులు జంగం అంజి, ఆకాష్, సాయిలు, బుమేష్, విట్టల్, ప్రశాంత్, కుమార్ పాల్గొన్నారు.

పనులు ప్రారంభం



భిక్కనూరు: మండలంలోని కాచాపూర్, లక్ష్మీదేవునిపల్లి గ్రామాల్లో సిమెంట్ రోడ్డు పనులను ఎంపీపీ గాలిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి, సర్పంచ్‌లు సులోచన, సుమలత, మాజీ ఎంపీపీ తోగరి సుదర్శన్ పాల్గొన్నారు.

బీమా పత్రం అందజేత



నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త పసుపుల ఎల్లబోయి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందడంతో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం పార్టీ తరపున రూ.2 లక్షల బీమా చెక్కును మృతుడి భార్య సాయవ్వకు అందజేశారు.

మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన నేతలు

సదాశివనగర్: శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాశ్‌ను హైదరాబాద్‌లో ఆదివారం సదాశివనగర్ మండలానికి చెందిన పలువురు ముదిరాజ్ కులానికి చెందిన సంఘం నేతలు కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పెసరి సాయిలు, నాయకులు నాగయ్య తదితరులు ఉన్నారు.



సౌర విద్యుత్ పనితీరుపై అవగాహన

కామారెడ్డి అర్బన్: సూర్య, చంద్ర గ్రహణాలు, అమావాస్య, పౌర్ణమి, సౌరవిద్యుత్ పనితీరు, జీర్ణ వ్యవస్థ తదితర అంశాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి శాస్త్రీయ అవగాహన కల్పిస్తున్నట్టు అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధులు జి.కార్తీక్, వాణిశ్రీ, భార్గవి తెలిపారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా కృష్ణాజీవాడి శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం వద్ద రెండు రోజుల పాటు వాటిపై దేవునిపల్లి విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా



విద్యార్థులను తాడ్వాయి ఎస్సై ఆంజనేయులు అభినందించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

పరీక్షలంటే భయం వీడాలి

బాన్సువాడ రూరల్: విద్యార్థులు పరీక్షలు అనే భయాన్ని వీడాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు గాలి నరేందర్ పదో తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు సూచించారు. ఆదివారం మండలంలోని కొత్తాబాది కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఏఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టీపట్టే చదువుకు స్వస్తి పలికి, చదివిన విషయం ఎక్కువ కాలం గుర్తుండిపోయేందుకు తీసుకోవాల్సిన మెళకువలు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అయ్యాల సంతోష్‌రావు, ఉపాధ్యాయులు సుధారాణి, సునీత, కవిత, రామలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వ్యక్తిత్వ వికాస నిపుణుడు

రసవత్తరంగా కుస్తీ పోటీలు


లింగంపల్లి మల్లారంలో కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

లింగంపేట: మండలంలోని లింగంపల్లి(ఖుర్దు) మల్లారం హనుమాన్ ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. టెంకాయ కుస్తీ నుంచి రూ. 1001 వరకు కుస్తీ పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు. పోటీలను తిలకించేందుకు పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి రాజయ్య, గ్రామ పెద్దలు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

మొరం దందా

- అనుమతుల్లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు


పెద్దకొడప్‌గల్ పించెరువులో జోరుగా సాగుతున్న మొరం తవ్వకాలు

పెద్దకొడప్‌గల్: అనుమతుల్లేకుండా యంత్రాలు ఉపయోగించి పెద్ద ఎత్తున తవ్వకాలు చేపడుతూ మొరం తరలిస్తున్నా అడిగేవారు లేకుండా పోయారు. మండల కేంద్రంలోని పించెరువులో కొందరు మొరం తరలిస్తుండటంతో 10 నుంచి 20 అడుగుల వరకు గుంతలు ఏర్పడ్డాయి. మొరం తరలింపును అడ్డుకునేందుకు నిఘా ఉంచినట్లు రెవెన్యూ అధికారులు పైకి చెబుతున్నా లోలోపల వ్యాపారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. అక్రమార్కులకు అధికారులు, నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ప్రభుత్వ భూములు, చెరువుల్లో ఇష్టం వచ్చినట్లు తవ్వేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో, సెలవుదినాల్లో జేసీబీలను వినియోగించి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మొరం తరలిస్తున్నారు. పించెరువులో మొరం తవ్వకాల వల్ల పెద్ద పెద్ద గోతులు ఏర్పడటంతో అందులో ఉన్న నీళ్లు తాగేందుకు వెళ్లి మూగజీవాలు అందులో పడి బయటకు రాలేక నానా అవస్థలు పడుతున్నాయి.


తవ్వకాల కారణంగా పించెరువులో ఏర్పడిన పెద్ద గుంతలు

ఆధ్యాత్మికం

■ సోమేశ్వర ఆలయంలో స్పీకర్ పూజలు


దుర్కి ఆలయంలో స్పీకర్ పోచారం

నస్రుల్లాబాద్: మండలంలోని దుర్కి గ్రామంలోని సోమేశ్వర ఆలయంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ పోచారం సురేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఉన్నారు.

■ ఉమాసంగమేశ్వర స్వామి కల్యాణం



ఎల్లారెడ్డిరూరల్/ఎల్లారెడ్డి: మండలంలోని ఉమా సంగమేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా కల్యాణం నిర్వహించినట్లు సర్పంచ్ దామోదర్ తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

■ అగ్నిగుండాల ఏర్పాటు

ఎల్లారెడ్డి: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో అగ్ని గుండాలను ఏర్పాటు చేశారు. భక్తులు అగ్నిగుండంలో నడిచి వెళ్లారు.

■ వెండి తొడుగు బహూకరణ

బాన్సువాడటౌన్: పట్టణంలోని పాతబాన్సువాడ శివాలయంలోని లింగానికి కౌన్సిలర్ దర్మల లింగమేశ్వర్ బహూకరించిన వెండి తొడుగును డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అందజేశారు.

■ లంకాదహనం



దోమకొండ: అశేషమైన భక్తుల మధ్య శనివారం అర్ధరాత్రి దోమకొండలో గంగన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి, సీతారాముల రథారోహనతో పాటు, ఆదివారం తెల్లవారుజామున మహారాష్ట్రలోని ఇంగోళి ప్రాంతం వారిచే లంకాదహనం కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అలయకమిటీ చైర్మన్ అబ్రబోయిన రాజు తెలిపారు.

■ భక్తి మార్గంలో నడవాలి



నిజాంసాగర్ (జుక్కల్): దైవ భక్తిని మించిన మార్గం మరొకటి లేదని ప్రతి ఒక్కరు భక్తితో ముందుకు వెళ్లాలని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ సింధే అన్నారు. ఆదివారం జుక్కల్ మండలం కౌలాస్ మహంతేశ్వర మఠంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

■ శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

మద్నూర్: మండల కేంద్రానికి సమీపంలో కొండపై ఉన్న సోమలింగాల ఆలయంలో ఎమ్మెల్యే హన్మంత్‌సింధే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

■ ఘనంగా చక్ర తీర్థం

దోమకొండ: శివరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం చక్ర తీర్థ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

గాంధారి: మండల కేంద్రంలోని భోగేశ్వరాలయ



ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రధాన వీధులగుండా కలశాలతో ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చారు.

■ త్రిలింగ రామేశ్వరాలయంలో..



నాగిరెడ్డిపేట: మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని తాండూర్ త్రిలింగ రామేశ్వరాలయంలో జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డితో పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.

■ ఐదు వేల దీపాలు..

దోమకొండ: మండల కేంద్రంలోని గడికోటలో మహదేవుని ఆలయం వద్ద శనివారం రాత్రి భక్తులు 5 వేల దీపాలు వెలిగించారు. అక్కడ నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన మువ్వ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కుచిపూడి నృత్యాలు, కంచర్ల సంతోష్ మ్యాజిక్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ శ్రీనివాస్‌రెడ్డి, గడికోట వారసులు కామినేని అనిల్‌కుమార్, శోభన, జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, సర్పంచ్ అంజలి తదితరులు పాల్గొన్నారు.


ఓం, స్వస్తిక్ ఆకారాలతో వెలిగించిన దీపాలు

సైనికుల్లా పని చేయాలి



సదాశివనగర్: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీజేపీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సూచించారు. రానున్న ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఆదివారం మండలంలోని కుప్రియాల్‌లో నిర్వహించిన ప్రజాగోస బీజేపి భరోసా కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు రూపెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మురికి కాల్వగా రోడ్డు



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణంలోని జీవదాన్ హైస్కూల్ నుంచి కొత్తబస్టాండ్ వరకు ఉన్న జన్మభూమి రోడ్డు మురికి కాల్వను తలపిస్తోంది. నిత్యం కిటకిటలాడే ఈ రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 40 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన 80 అడుగుల రోడ్డును కొందరు ఆక్రమించుకోవడంతో ప్రస్తుతం 40 అడుగుల రోడ్డుగా మారింది. మున్సిపల్ పాలకవర్గం స్పందించి మురికి నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.